RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం  AKSHARA VEDAM TELUGU DAILY

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంపుటి : 04 | సంచిక : 35 | ఎడిటర్ :పొన్నం ప్రసాద్ గౌడ్ | ఆదివారం 04-01 -2026 | పేజీలు -6 | వెల: రూ. 05.00

## బంగ్లాలో ఆగని దాడులు

- వరుస దాడుల్లో హిందువుల హతం
- తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

ఢాకా -03జనవరి అక్షర వేదం

బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన..



-మిగతా 2 లో


## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ రక్తపాతం

- రెండు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి
- సుక్మాలో 12 మంది, బీజాపూర్‌లో ఇద్దరు

రాయ్ పూర్ -03జనవరి అక్షర వేదం

ఛత్తీస్‌గఢ్ అడవులు మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లాయి. సుక్మా, బీజాపూర్ జిల్లాల్లోని పచ్చని అడవులు రక్తమోడాయి. రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 14 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశాల నుంచి భారీగా ఆయుధాలు లభించాయి. ఈ ఏడాదిలో జరిగిన మొదటి భారీ మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ ఇదేనని అధికారులు చెప్పారు.పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

-మిగతా 2 లో





## వెనిజులాపై అమెరికా బరితెగింపు

- డ్రగ్స్ పేరుతో చమురు కోసం దాడి
- కారకస్ సహా పలు ప్రాంతాల్లో బాంబుల మోత
- దేశంలో అత్యవసర పరిస్థితి
- అమెరికా కస్టడీలో మదురో దంపతులు
- తమ నేత ఆచూకీ చెప్పాలన్న వెనిజులా
- అమెరికాది క్రిమినల్ చర్య అంటూ ఖండన
- ట్రంప్ దూకుడును ఖండించిన దేశాలు

కారకస్ -

మొత్తానికి అందరూ ఊహిస్తున్నదే జరిగింది. చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి. అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయి. వారిద్దరూ తమ అధీనంలోనే వున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన ట్రంప్, అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బలగాల సహకారంతో పని పూర్తి చేశామన్నారు. మదురోపై క్రిమినల్ అభియోగాల విచారణ వుంటుందని చెప్పారు. వెనిజులాలోని పలు రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగినట్లు వార్తలందాయి. శనివారం తెల్లవారు జాము నుంచి చాలా వేగంగా ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి.వెనిజులా గగనతలాన్ని ఉపయోగించవద్దంటూ దాడులకు ముందుగానే అమెరికా విమానయాన సంస్థలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, నివాస సముదాయాలే లక్ష్యంగా దాడులు జరిగాయని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ తెలిపారు. ప్రభుత్వ టీవీతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆమె, తమ అధ్యక్షుడు

-మిగతా 2 లో

# కేసీఆరే దోషి

## ప్రాజెక్టులకు మరణశాసనం రాసింది ఆయనే

- వాటిని ఏపీకి తనఖాపెట్టిన ఘనుడాయన
- ప్రాణమున్నంత వరకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తా
- మా చిత్తశుద్ధిని శంకిస్తే తోలుతీస్తామన్న వారి నాలుకలు కోస్తా
- బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపిస్తాం
- 'నీళ్లు-నిజాలు'పై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు ప్రతిపాదన
- ఉభయసభలు సోమవారానికి వాయిదా



హైదరాబాద్ -03జనవరి అక్షర వేదం

తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమే..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాండ' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. 'దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయనుడ' అని సీఎం భావోద్వేగంతో చెప్పారు.

-మిగతా 2 లో




## సీఎంది నేర ప్రవృత్తి

- అసెంబ్లీలో అబద్ధాల వరద పారించారు
- బెదిరిస్తూ, బూతులు మాట్లాడారు
- కేసీఆర్‌ను ప్రశ్నించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే :
- బీఆర్ఎస్ ఎల్పీ ఉపనాయకులు టీ హరీశ్‌రావు

హైదరాబాద్ -03జనవరి అక్షర వేదం

అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత టీ హరీశ్‌రావు అన్నారు. బెదిరిస్తూ, బూతులు మాట్లాడుతూ ఆయన తన నేర ప్రవృత్తిని బట్టబయలు చేసుకున్నారని విమర్శించారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావును ప్రశ్నించడం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని సీఎం గ్రహించాలని హితవు పలికారు. 'నీళ్ల-నిజాలు' అంశంపై అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఆక్షేపించారు. ఈ మేరకు శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆయన ప్రసంగం మొత్తం అబద్ధాలేనని కొట్టిపారేశారు.

-మిగతా 2 లో




## టెస్లాను దాటిన బీవైడీ

- గ్లోబల్ విక్రయాల్లో టాప్‌లోకి.
- ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బీవైడీ రికార్డ్.

న్యూఢిల్లీ -

అమెరికాకు చెందిన అపరకుబేరుడు ఎలన్‌మ స్కుకు చెందిన టెస్లాను చైనా ఆటోమొబైల్ దిగ్గజం బీవైడీ అధిగమించింది. గడిచిన ఏడాది 2025 విక్రయాల్లో మొదటిసా రిగా టెస్లాను బీవైడీ వెనక్కి నెట్టింది. గ్లోబల్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం..ప్రపంచంలోనే అత్యధిక విద్యుత్ వాహనాలను విక్రయించిన సంస్థగా బీవైడీ రికార్డ్ సృష్టించింది. మరోవైపు టెస్లా అమ్మకాలు తొలిసారి తగ్గిపోయాయి. 2025లో గ్లోబల్‌గా టెస్లా 16.3 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది. ఇది గత ఏడాదిలోని 17.3 లక్షల యూనిట్లతో పోలిస్తే 8.6 శాతం తగ్గుదల. వార్షిక ఉత్పత్తిలోనూ 6.7 శాతం పతనాన్ని చవి చూసింది. మరోవైపు 2025లో బీవైడీ 46 లక్షల యూనిట్లను డెలివరీ చేసింది.ఇది 2024 కంటే 7.7 శాతం అదనం. ఇందులో కేవలం పూర్తి ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 28 శాతం పెరిగి 22.5 లక్షల

-మిగతా 2 లో

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి

హైదరాబాద్ -03జనవరి అక్షర వేదం

పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం,

-మిగతా 2 లో





## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

- అయినా పట్టించుకోని సీఎం రేవంత్ రెడ్డి
- జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు

సూర్యాపేట,--03జనవరి అక్షర వేదం

తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. (శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు.

-మిగతా 2 లో

## సర్కార్ విద్యార్థులు న్యూస్ పేపర్లు చదవాల్సిందే

- యూపీ బాటలో రాజస్థాన్.. అమలుకు ఉత్తర్వులు జారీ
- పిల్లల్లో పఠనాసక్తి, జనరల్ నాలెడ్జ్ పెంచడానికి విద్యా శాఖ కృషి



2 లో

# పోరాట పటిమ, తెగింపు నేర్పింది తెలంగాణే

## కొండగట్టు అంజన్నతోనే నాకు పునర్జన్మ

- వ్యక్తులపై కాదు.. పాలసీలపైనే మా పోరాటం
- రెండు రాష్ట్రాల సమన్వయంతో ఆలయ అభివృద్ధి
- జగిత్యాల జిల్లా కొండగట్టులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో ఆలయ అభివృద్ధి పనులు
- 96 గదుల వసతి సముదాయ నిర్మాణానికి శంకుస్థాపన



కరీంనగర్ -03జనవరి అక్షర వేదం

నాలో ఉన్న తెగువ, తెగింపు, పోరాట పటిమ నేర్పింది తెలంగాణే.. నా పోరాటం వ్యక్తులపై కాదు.. పాలసీలపైనే ఉంటుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్నను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. గతంలో విద్యుత్ ప్రమాదం నుంచి అంజన్నే తనను కాపాడారని, కొండగట్టు తనకు పునర్జన్మ ఇచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ..

-మిగతా 2 లో

# ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ రక్తపాతం

మొదటి తరువాయి

బీజాపూర్‌లోని బసగూడ తర్రెం అటవీ ప్రాంతం, సుక్మాలోని కొంతా కిష్టారమ్ అటవీ ప్రాంతాల్లో మావోయిస్టులు దాగి ఉన్నారన్న సమాచారం నిఘా వర్గాల ద్వారా అందింది. అనంతరం జిల్లా రిజర్వ్ గార్డు (డిఆర్‌జి) బృందాలు శనివారం ఉదయం వేర్వేరుగా తమ పరిధిలోని ప్రాంతాల్లో సోదాలు జరిపాయి. ఈ క్రమంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 14 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. సుక్మా ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం నుంచి 12 మంది మావోయిస్టు మృతదేహాలను, బీజాపూర్ నుంచి ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్టు బస్తర్ ఐజి సుందర్రారు పట్టిలింగం చెప్పారు. ఘటన ప్రదేశాల నుంచి ఒక ఏకే-47, ఇన్సాస్ రైఫిల్, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన రెండు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నట్టు ఆయన తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆపరేషన్ వివరాలను మాత్రం వెల్లడించలేదు. పూర్తి వివరాలను ఆపరేషన్ ముగిశాక చెప్తామని వివరించారు. ఇక ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా సిబ్బందికి ఏమైనా గాయాలయ్యాయా అన్నదానిపై ఎలాంటి సమాచారమూ లేదు. దీని గురించి ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.256 మంది మావోయిస్టులు మృతి.. 1650 మంది లొంగుబాటుఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో సుక్మా, బీజాపూర్ జిల్లాలు అత్యంత మావోయిస్టు ప్రభావిత జిల్లాలుగా ఉన్నాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్‌లో ఒకప్పుడు వీటిని మావోయిస్టులకు కంచుకోటగా పిలిచేవారు. ఇప్పుడు అవే జిల్లాల్లో ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం, మావోయిస్టులు తమ ప్రాణాలను కోల్పోతుండటం గత కొన్ని నెలలుగా జరుగుతున్నది. ముఖ్యంగా 2025లో బస్తర్ ప్రాంతంలో మావోయిస్టులకు పెద్దదెబ్బే తగిలిందని అధికారులు అంటున్నారు. ఇక్కడ దాదాపు 256 మంది మావోయిస్టులు మృతిచెందగా, దాదాపు 1650 మంది లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసిపోయారని వారు గుర్తు చేస్తున్నారు. దేశంలో మావోయిస్టులను లేకుండా చేయడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ సర్కారు నిర్ణయించుకున్నది. ఇందుకోసం ఈ ఏడాది మార్చి 31ని డెడ్‌లైన్‌గా నిర్దేశించుకున్నది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో పదేపదే ఇదే విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌తో అడవులను జల్లెడపడుతూ మావోయిస్టులపై హత్యాకాండకు పాల్పడుతోంది.

# బంగ్లాలో ఆగని దాడులు

మొదటి తరువాయి

తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

# సీఎంది నేర ప్రవృత్తి

మొదటి తరువాయి

ఆయన వికృతభాషకు సభ్యసమాజం తలదించుకుంటున్నదనీ, స్పీకర్ ఆయన్ని వారించకపోవడం విచారకరమని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కోసం 2009 సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కార్యాలయం నోట్ ఇస్తే, 2014 ఎన్నికల సమయంలో డీపీఆర్ కోసం జీవో జారీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీది అని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమంలో ఏనాడు భాగం పంచుకోలేదని చెప్పారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగే పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అన్ని విషయాల్ని ఆధారాలతో వివరిస్తానని తెలిపారు.

# వెనిజులాపై అమెరికా బరితెగింపు

మొదటి తరువాయి

ఆయన భార్య జీవించి వున్నారా లేదా చెప్పాలని, ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అమెరికా ఆర్మీలో అత్యున్నత మిషన్ యూనిట్ అయిన ఎలైట్ డెల్టా ఫోర్స్ సభ్యులు మదురో దంపతులను కస్టడీలోకి తీసుకున్నట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా అమెరికా మిలటరీ చర్యను పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. తొలుత శనివారం తెల్లవారు జామున రాజధాని నగరంలో ఏడు చోట్ల పేలుళ్ళు సంభవించాయి.నగరంలో పలు చోట్ల దట్టమైన పొగ కమ్ముకున్న, ప్రజలు వీధుల్లో పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కారకస్ గగనతలంలో పలు అమెరికా చినూక్ మిలటరీ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న వీడియోతో సహా ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు బయటకు వచ్చాయి. బాంబు దాడుల కారణంగా కారకస్‌లోని మిలటరీ బేస్‌తో సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న విమానాల శబ్దాలు కూడా వినిపించాయని అధికారులు తెలిపారు. నెలల తరబడి తమపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నాలు సాగించిన ట్రంప్ చివరకు పౌర, సైనిక స్థావరాలపై దాడులకు తెగించారని మదురో ప్రభుత్వం విమర్శించింది.దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించింది. పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్టు తెలిపింది. పదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసినట్టు తెలిపింది. 'మన గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించాయి. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు మన ప్రజల ఆవాసాలపై విరుచుకుపడుతున్నాయి." అని వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినొ లోపెజ్ సోషల్ మీడియాలో వీడియో ప్రకటన చేశారు. దక్షిణ కారకస్‌లోని అతి పెద్ద మిలటరీ సముదాయంపై, మిరాండా, అరగ్వా, లా గుయిరా, రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగాయని లోపెజ్ తెలిపారు. ఈ దాడులతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలను అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

# కేసీఆరే దోషి

మొదటి తరువాయి



ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 'నీళ్లు-నిజాలు' అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలోడకాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూడ అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎండ ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్‌ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్‌ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.శాసననసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

# పోరాట పటిమ, తెగింపు నేర్పింది తెలంగాణే

మొదటి తరువాయి

ద

'రాజకీయాల్లో తనకు కావాల్సిన పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నేల నుంచే వచ్చాయి' అని అన్నారు. ఓటమికి భయపడకుండా ప్రజల కోసం నిలబడే తత్వం ఇక్కడి ప్రజల స్ఫూర్తి నుంచే తనకు వచ్చిందన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోటీ చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు. రాజకీయాల్లో తనకు వ్యక్తిగతంగా ఎవరూ శత్రువులు లేరని పవన్ స్పష్టం చేశారు. జనసేన పోరాటం ఎప్పుడూ విధానాల (పాలసీల) పరంగానే ఉంటుందని, అందులో ప్రజా ప్రయోజనాలే పరమావధి అని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో 'జనసైనికులు' ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. వంద మైళ్ల ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుందని, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా సాగుతోందని అన్నారు.అభివృద్ధిలో రెండు రాష్ట్రాల సహకారంకొండగట్టు ఆలయ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొండగట్టు గిరిప్రదక్షిణ



మార్గం సుగమం చేసేందుకు అవసరమైతే తాను స్వయంగా పాల్గొంటానని ప్రకటించారు. కొండగట్టు ఆలయానికి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం టీటీడీ కేటాయించిన రూ.35.19 కోట్లతో పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ భూమిపూజ చేశారు. ఇందులో భాగంగా 96 గదులతో కూడిన భారీ వసతి సముదాయం (ధర్మశాల), సందర్శకుల కోసం ప్రత్యేకంగా దీక్ష విరమణ మండప నిర్మాణానికి శంకస్థాపన చేశారు. ఈ పర్యటనలో తెలంగాణ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, టీటీడీ చైర్మెన్ బిఆర్.నాయుడు తదితరులు పాల్గొన్నారు.నేను సెంట్రలిస్టుని.. : పవన్‌కళ్యాణ్'నాకు ఏ సిద్ధాంతమూ లేదంటారు. నాకు ఫలానా సిద్ధాంతం ఏదైనా ఉందని చెప్పాలంటే నేను లెఫ్టిస్టునో, రైటిస్టునో కావచ్చు. కానీ నేను సెంట్రలిస్టును. ఎందుకంటే డబ్బు ఉన్న వాడే ఉండకూడదు అని చెప్పే కమ్యూనిస్టు సిద్ధాంతమే సరైందయితే.. కమ్యూనిస్టు దేశం చైనానే క్యాపిటలిస్టుగా మారింది. అందుకే నేను సెంట్రలిస్టు సిద్ధాంతాన్ని ఒక ప్రయోగంగా తీసుకుని ముందుకు వెళ్తున్నా. అది పనిచేయడం వల్లే నేను ఉప ముఖ్యమంత్రిని అయ్యాను.' అని పవన్ తన కార్యకర్తల ప్రత్యేక సమావేశంలో వ్యాఖ్యానించారు. దేశంలో మెజార్టీ ప్రజలంతా పాటించే హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన తాను ముస్లిములకు వ్యతిరేకం కాదని, నేను ఏ వర్గానికో, ఏ మతానికో కొమ్ముకాయనని తెలిపారు. హిందూ దేవుళ్లపై చేస్తున్న అసత్య ప్రచారాన్ని తప్పు అన్నందుకు తన మీద మత ముద్ర వేస్తున్నారన్నారు.సుమారు అరగంటకుపైగా మాట్లాడిన పవన్ కళ్యాణ్ తెలంగాణ సాయుధ పోరాటం గురించి, ఆదిలాబాద్ అటవి తల్లిబాట, నల్లమల యురేనియం తవ్వకాల వ్యతిరేక పోరాటం ఇలా పలు అంశాలపై మాట్లాడారు. తనకు బలహీనమైన వ్యక్తులు వేల మంది అవసరం లేదని, పార్టీ కోసం బలంగా నిలబడే వంద మంది ఉన్నా చాలంటూ కార్యకర్తలకు హితబోధ చేశారు.

## కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

మొదటి తరువాయి


అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని్గ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్టిబ్యూట్రరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు.

## సర్కార్ విద్యార్థులు న్యూస్ పేపర్లు చదవాల్సిందే

**యూపీ బాటలో రాజస్థాన్.. అమలుకు ఉత్తర్వులు జారీ**

**పిల్లల్లో పఠనాసక్తి, జనరల్ నాలెడ్జ్ పెంచడానికి విద్యా శాఖ కృషి**

జైపూర్,



ఉత్తర్ ప్రదేశ్ తరహాలోనే రాజస్థాన్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వార్తాపత్రికల పఠనాన్ని తప్పనిసరి చేస్తూ రాజస్థాన్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం, పదజాలాన్ని మెరుగు పరచడం, ప్రపంచ జ్ఞానాన్ని పెంచే లక్ష్యంతో రాజస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఉదయపు ప్రార్థనా సమావేశంలో(మార్నింగ్ అసెంబ్లీ) కనీసం పది నిమిషాలపాటు వార్తాపత్రికలను విద్యార్థులు చదవాలని డిసెంబర్ 31న జారీ చేసిన ఉత్తర్వులో రాజస్థాన్ ప్రభుత్వం ఆదేశించింది.ప్రతి ప్రభుత్వ సీనియర్ సెకండరీ, ఇంగ్లిష్ మీడియం స్కూళ్లు తప్పనిసరిగా రెండు వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, అందులో ఒకటి హిందీ, మరొకటి ఇంగ్లిష్ పత్రిక ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. అప్పర్ ప్రైమరీ స్కూళ్లు తప్పనిసరిగా కనీసం రెండు హిందీ వార్తా పత్రికలను తెప్పించుకోవాలని, వీటికి అయ్యే ఖర్చును రాజస్థాన్ విద్యా మండలి భరిస్తుందని తెలిపింది.

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం


మొదటి తరువాయి

ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్దరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# టెస్లాను దాటిన బీవైడీ

మొదటి తరువాయి

యూనిట్లకు చేరుకున్నాయి. 'చైనా నూతన ఇంధన వాహనాల తయారీదారులు ఉత్పత్తి, సరఫరా గొలుసులలో మరింత పోటీతత్వాన్ని సాధిస్తున్నారు. ఈ కంపెనీలు పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)పై నిరంతరం పెట్టుబడులు పెట్టడం, సాంకేతికతను వేగంగా అభివృద్ధి చేయడం, చైనాలోని అధునాతన తయారీ ఫ్యాక్టరీలు తదితర అంశాలు ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయి." అని చైనా ప్యాసింజర్ కార్ అసోసియేషన్ సెక్రెటరీ జనరల్ కుయ్ డాంగ్షు పేర్కొన్నారు.



# ప్రొ.బి.విజయకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు-2026

**-ప్రదానం చేసిన తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్**




**హైదరాబాద్, జనవరి 03 (అక్షర వేదం) :** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం తెలంగాణ మేధావుల ఫోరం(టీఎంఎఫ్) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి, ఆఫీస్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ అఫైర్స్ ఓయూ డైరెక్టర్ ప్రొ.బి.విజయకు సావిత్రిబాయి పూలే ఎక్సలెన్సీ అవార్డు-2026ను ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి హక్కుల కోసం సమాజంలోని రుగ్మతులను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. మహిళా హక్కులు మానవ హక్కులని తొలిసారి నినాదించినది సావిత్రిబాయి పూలే అన్నారు. టీఎంఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 22 ఏళ్లుగా మహిళల విద్యాభివృద్ధికి చదువుల తల్లి, క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే అని వివరించారు. ఓయూ జియోగ్రఫీ సీనియర్ ప్రొఫెసర్ ఎల్.అశోక్ కుమార్ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు సావిత్రిబాయి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యావాప్తికై కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.మహమ్మద్ అక్తర్ అలీ, ఓయూ కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొ.ఎం.ఏ.హమీద్, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొని ప్రొ.బి.విజయను పూలమాల, శాలువ, జ్ఞాపికతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొడవటూరు సర్పంచ్ నీల కవిత మురళికి ఘన సన్మానం




**బచ్చన్నపేట, జనవరి 04 (అక్షరవేదం):** -మండలంలోని కొడవటూరు గ్రామ సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన నీల కవిత మురళిని శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ చురుకైన పాత్ర పోషించాలని కోరుతూ,ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు మరియు అధికారులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.దేవస్థాన ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ మర్యాదలతో సర్పంచ్ను శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి,ఆలయ ప్రగతికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో దేవస్థానం ఈవో చిందం వంశీ, ఇన్స్పెక్టర్ నల్గొండ నిఖిల్, గ్రామ కార్యదర్శి రూప.ఆలయ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి,ప్రధాన అర్చకులు ఓం నమశ్శివాయ.సభ్యులు నిమ్మ కరుణాకర్ రెడ్డి,రామకృష్ణ,శివ రాములు,రాజయ్య, వెంకటయ్య.?ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్కు అభినందనలు తెలిపారు.

# ప్రేమ నుంచి విడాకుల వరకూ మన సంబంధాలు ఏమి చెబుతున్నాయి?

**అక్షర వేదం/హైదరాబాద్/ జనవరి 03**

ప్రేమ వివాహాలు అనేవి కేవలం భావోద్వేగాల మీద మాత్రమే ఆధారపడిన అంశాలా?లేక వాటి వెనుక శాస్త్రీయ ఆధారాలు, గణాంకాలు కూడా ఉన్నాయా? ఈ ప్రశ్నకు సమాధానం వెతికిన మానసిక శాస్త్ర పరిశోధనలు సంబంధాల విజయ-విఫలతలను చాలా స్పష్టంగా వివరించాయి. నాలుగు దశాబ్దాలకు పైగా జరిగిన సంబంధాల అధ్యయనాలు వేలాది దంపతుల జీవితాలను పరిశీలించి ప్రేమ -వివాహాల వెనుక ఉన్న నిజాలను వెలుగులోకి తీసుకొచ్చాయి. ఈ పరిశోధనలకు ముఖ్యమైన ఆధారంగా నిలిచిన సిద్ధాంతాల్లో ఒకటి డాక్టర్ జాన్ గాట్ మన్ అభివృద్ధి చేసిన సంబంధ శాస్త్రం.



**ప్రేమ అంటే ఏమిటి ?సంబంధాల పునాదులపై శాస్త్రీయ దృష్టి:**

ప్రేమ అనేది కేవలం ఆకర్షణ లేదా మాటలకే పరిమితం కాదు, పరిశోధనల ప్రకారం ప్రేమ అంటే:

భావోద్వేగ భద్రత

ఒకరికొకరు స్పందించే సామర్థ్యం

గౌరవం, నమ్మకం సంతోషంగా ఉన్న జంటలు రోజు చిన్నచిన్న అనుసంధాన సంకేతాలు ఇస్తుంటారు .ఒక ప్రశ్న, ఒక నవ్వు ,ఒక స్పర్శ. అధ్యయనాల ప్రకారం దీర్ఘకాలంగా సంతోషంగా ఉన్న జంటలు ఈ సంకేతాలకు సుమారు 85 శాతం సందర్భాల్లో స్పందిస్తారు. కానీ విడిపోయిన జంటలు 30 శాతం కంటే తక్కువ మాత్రమే స్పందించారు. స్పందన తగ్గినప్పుడే ప్రేమ దూరం అవుతుంది.

**వివాహ బంధం నిలవాలంటే అదృష్టం కాదు అవగాహన అవసరం:**

వివాహ బంధం నిలవాలంటే ప్రేమ మాత్రమే సరిపోదు భావోద్వేగ అవగాహన కూడా అవసరం. పరిశోధనల్లో బయటపడిన ముఖ్య విషయం ఏమిటంటే, వాదనలు ఉండటం సహజం కానీ వాదనలో మాట్లాడే తీరే వివాహ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. వాదన సమయంలో పరస్పర గౌరవం ఉంటే సంబంధం బలపడుతుంది అవమానం ఉంటే అదే సంబంధాన్ని కూల్చివేస్తుంది.

**సంబంధాల్లో సమస్యలు ఎందుకు వస్తాయి? శాస్త్రం చెప్పే నిజం:**

ప్రతి సంబంధం లో సమస్యలు ఉంటాయి .పరిశోధనల ప్రకారం దంపతుల మధ్య వచ్చే సమస్యల్లో సుమారు 69 శాతం సమస్యలు శాశ్వతమైనవే. అవి పూర్తిగా మారవు కానీ సంతోషంగా ఉన్న జంటలు సమస్యలపై యుద్ధం చేయరు, సమస్యతో కలిసి ఎలా జీవించాలో నేర్చుకుంటారు. ఇది ఆరోగ్యకరమైన సంబంధానికి అసలు రహస్యం.

**విడాకులకు దారి తీసే హెచ్చరిక సంకేతాలు:**

సంబంధాలపై చేసిన దీర్ఘకాల పరిశోధనల్లో ఒక ఆశ్చర్యకరమైన విషయం బయటపడింది- దంపతుల సంభాషణ కొన్ని నిమిషాలు పరిశీలించడం ద్వారా ఆ వివాహం కొనసాగుతుందా? లేదా విడాకులకు దారితీస్తుందా అన్నది 90 శాతం కంటే ఎక్కువ ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చు.

విడాకులకు దారి తీసే ప్రధాన కారణం ప్రేమ లేకపోవడం కాదు- తప్పుడు సంభాషణ పద్ధతి.

**సంబంధాన్ని బలపరిచే ఏడు శాస్త్రీయ దశలు:**

గాట్ మన్ సిద్ధాంతంలో ముఖ్యంగా చెప్పబడిన 7 సంబంధం నిర్మాణ దశలు ఇవి:1) ఒకరినొకరు లోతుగా అర్థం చేసుకోవడం 2) ప్రేమ ,అభిమానం స్పష్టంగా వ్యక్తపరచడం 3) చిన్న అనుసంధాన సంకేతాలకు స్పందించడం 4) సానుకూలతను పెంచుకోవడం (5:1 నిష్పత్తి) 5) సంఘర్షణలను గౌరవంతో నిర్వహించడం 6) దంపతులిద్దరూ కలిసి అర్థవంతమైన లక్ష్యాలు నిర్మించడం 7) భావోద్వేగా భద్రతను కాపాడుకోవడం ఈ దశలు పాటించిన సందర్భాల్లో సంతృప్తి స్థాయి గణనీయంగా పెరుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

**గాట్మన్ సిద్ధాంతంలో సంబంధాలను నిర్వీర్యం చేసేఅత్యంత హానికరమైన నాలుగు ప్రవర్తనలు గుర్తించబడ్డాయి:**

1) తీవ్రమైన విమర్శలు 2) అవమానం లేదా హేళన 3) రక్షణాత్మక ధోరణి 4) మౌనం వహించడం ( దూరమవడం) ఈ నాలుగు లక్షణాలు ఎక్కువగా ఉన్న సంబంధాల్లో విడాకుల అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. పరిష్కారం ఏమిటి? విమర్శకు బదులు భావాన్ని చెప్పడం అవమానానికి బదులు గౌరవం రక్షణకు బదులు బాధ్యత మౌనానికి బదులు శాంతమైన సంభాషణ

**దంపతుల కౌన్సిలింగ్: ఫలితాలు ఏమి చెబుతున్నాయి?**

ఈ శాస్త్రీయ సూత్రాల ఆధారంగా రూపొందించిన దంపతుల కౌన్సిలింగ్ లో పాల్గొన్న జంటలలో 70 నుండి 80 శాతం మందికి వారి అన్యోన్యతలో స్పష్టమైన మెరుగుదల కనిపించింది. సరైన మార్గదర్శకత్వం ఉంటే దూరమైన బంధం కూడా మళ్లీ బలపడగలదని ఇది నిరూపిస్తుంది.

**ముగింపు:**

ప్రేమను నిలబెట్టుకోవడం నేర్చుకోవచ్చు ప్రేమ వివాహం అనేవి అదృష్టంమీద ఆధారపడినవి కావు అవి నేర్చుకునే కళలు .సంబంధాన్ని ఎలా కాపాడుకోవాలో తెలిసినప్పుడు ప్రేమ నిలుస్తుంది .వివాహ బంధం బలపడుతుంది. విడాకుల నుండి తప్పించుకోవచ్చు .శాస్త్రం మనకు చెబుతున్న నిజం ఇదే.

**-రాధిక సోమ సైకాలజికల్ కౌన్సిలర్ సెరెనిటీ స్పేస్ కౌన్సిలింగ్ సెంటర్ 9347166650**

# వి4 ఫ్యాషన్,లైఫ్స్టైల్, షాపింగ్ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి.**

**మేడిపల్లిలో వి4 ఫ్యాషన్, లైఫ్స్టైల్,షాపింగ్ ఒకే వేదికపై**





గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి ప్రాంతంలో గల ఎం కె బి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు పోరెడ్డి కవిత రెడ్డి, చిలుముల రజిత రెడ్డి ఆధ్వర్యంలో వి4 ఈవెంట్ వారు నిర్వహించిన ఫెస్టివల్ సీజన్2 లైఫ్ స్టైల్ ఫ్యాషన్ కార్యక్రమం సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఫ్యాషన్, లైఫ్స్టైల్, షాపింగ్ను ఒకే వేదికపై అందిస్తూ ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు స్థానిక వ్యాపారాలకు, మహిళలకు ప్రోత్సాహంగా నిలుస్తాయని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు.నిర్వాహకులు మాట్లాడుతూ వివిధ రకాల ఫ్యాషన్ స్టాల్స్, లైఫ్స్టైల్ ఉత్పత్తులు, హ్యాండ్మేడ్ ఐటమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని జనవరి 3, 4 రెండు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని షాపింగ్ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, సామల సందీప్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నార్ను


# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**అక్షర వేదం/రాయికల్ జనవరి 03:** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, విద్యా ప్రదాత అయిన సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకుంటున్నాము. ఆమెకు నా హృదయపూర్వక నివాళులు." ఆమె భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కవయిత్రి అని, బాలికలు, అణగారిన వర్గాల విద్య కోసం ఆమె చేసిన పోరాటాన్ని ముఖ్యంగా ప్రస్తావించాలి. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం ఆమె ముఖ్య సిద్ధాంతాలని, సమాజంలోని దురాచారాలను ధైర్యంగా ఎదుర్కొని, మహిళా సాధికారతకు పునాది వేసిన గొప్ప నాయకురాలని వివరిస్తూ, ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునివ్వాలి.ఆమె చూపిన మార్గంలో నడుద్దాం, ప్రతి ఒక్క ఆడపిల్ల చదువుకునేలా చూద్దాం. సమసమాజ నిర్మాణంలో క్రియాశీలకంగా పాల్గొందాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత ,విద్యాన్వేష్ ఉపాధ్యాయులు మహేష్, రంజిత్ ,అప్సర్, వెంకటేష్, రజిత, సంజన, మంజుల,శ్రీజ ,స్రవంతి, సౌజన్య, కవిత ,సాయి హర్ష, నిహారిక ,అనూష, మమత తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమణ వ్యాధులు గుర్తింపు చికిత్స పై వ్యాక్సినేషన్ అవగాహన కార్యక్రమం

**అక్షర వేదం, జైపూర్, జనవరి 03**




మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ఈరోజు ఇందారం గ్రామపంచాయతీ లో వ్యాక్సినేషన్ కార్యక్రమం అదేవిధంగా అసంక్రమణ వ్యాధులు గుర్తింపు చికిత్సల పైన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎండి ఫయాజ్,ఉపసర్పంచ్ శివ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టి వ్యాక్సినేషన్ ద్వారా వ్యాధుల నివారణ పైన, అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారికి గుర్తించడం బి బి, డయాబెటిస్, క్యాన్సర్లు ఇతర జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మందులను సరైన సమయంలో వాడాలని అవగాహన కలిగించినారు. ముఖ్యంగా జీవనశైలి మార్పులతో చాలామందికి అసంక్రమణ వ్యాధులు రావడం జరుగుచున్నది. అదేవిధంగా మనము ఈ చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకున్నచో నిమోనియా ఇతర వ్యాధులకు దూరంగా ఉండవచ్చును, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రత పైన అవగాహన కలిగించినారు. ఈ కార్యక్రమంలో సుప్రవైజర్ జ్యోతి, కృష్ణవేణి, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, పద్మ, భాగ్యలక్ష్మిపాల్గొన్నారు. అదేవిధంగా టేకుమట్ల గ్రామంలో గ్రామపంచాయతీలో ఆరోగ్య కార్యకర్త పద్మ ద్వారా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశ ఉమశ్రీ, తిరుమల పాల్గొన్నారు. ముఖ్యంగా వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన చర్యలు, ముందస్తు చర్యల పైన సూచనలు ఇవ్వడం జరిగినది.

## ప్రపంచ తెలుగు మహాసభలకు
# దేవులపల్లి రమేశ్ కు ఆహ్వానం






**అక్షర వేదం/ సిద్దిపేట నంగునూర్, జనవరి 03**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,గుంటూరులో జరిగే 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు గాను, సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండల కేంద్రానికి చెందిన రచయిత, కవి బీసీ గురుకుల,ఎంజేపీ తెలుగు అతిథి ఉపాధ్యాయులు దేవులపల్లి రమేశ్, ఆహ్వానం అందుకున్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు,ఆధ్వర్యంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు, ఈనెల 3వ తేది నుండి 5వ తేదీలలో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల సదస్సులో పాల్గొనవలసిందిగా ఆంధ్ర సారస్వత పరిషత్తు, అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్,తెలుగు మహాసభల సమన్వయకర్త, పి. రామచంద్ర రాజు, కొల్లి రమావతి, ఆహ్వానం పంపారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు అవకాశం రావడం చాలా సంతోషకరమని, తెలుగు భాష గొప్పతనం, గురించి కవితా గానం చేస్తున్నట్లు, కవి దేవులపల్లి రమేశ్ పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మన తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం తెలుగు వారి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వివిధ రాష్ట్రాల మంత్రులు, వివిధ దేశాల కవులు కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

# మహిళలు విద్య,రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలి

**మాజీ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సత్కారం.**
**మహిళలకు విద్య, రాజకీయ సామాజిక సేవా రంగాల్లో రాణించాలని**



**అక్షర వేదం/రాయికల్ జనవరి 03:**
రామాజిపేట మాజీ సర్పంచ్, రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ మహిళలకు విద్య, రాజకీయ సామాజిక సేవా రంగాల్లో రాణించాలని. మండలం లోని రామాజిపేట గ్రామ రామాలయ కళ్యాణ మండపం లో మాజీ సర్పంచ్ వాసరి రవి ఆధ్వర్యంలో గ్రామం లో నూతనంగా ఎన్నికైన మహిళ వార్డు సభ్యులను,ఐకేపీ మహిళ సంఘ ప్రతినిధులను,సి.ఎ లను,ఎ.ఎన్.ఎమ్,ఆశ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రామ స్థాయిలో ప్రజలకు విశిష్ట సేవలు అందించడం శుభపరిణామం అని,ప్రతి ఒక్క మహిళ తమ పిల్లలను విద్య,సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించే విధంగా తీర్చి దిద్దాలని,సావిత్రి బాయి పూలే,ఝాన్సీ రాణి లాంటి స్త్రీ మూర్తులను ఆదర్శ వంతంగా తీసుకోవాలని అన్నారు. మహిళలకు సమాజంలో గౌరవం దక్కినప్పుడే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. అనంతరం మహిళా ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మోహన్, ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,వార్డు సభ్యులు ఇద్దం మమత తిరుపతి రెడ్డి,మర్రి కళ్యాణి తిరుపతి యాదవ్,జల, ఎ.ఎన్.ఏం జలజ, ఆశ కార్యకర్తలు నాగిరెడ్డి లత, సూర మమత,పడిగెలా లావణ్య,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు, గ్రామ నాయకులు దుగ్యాల లక్ష్మీపతి రావు,బేతి వంశీ రెడ్డి, ఇద్దం గంగారెడ్డి,విజయ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన సావిత్రీ భాయి పూలే జ యంతి వేడుకలు



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 3:**
జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శని వారం రోజున సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా సావిత్రీ భా యి పూలే చిత్ర పటానికి పూల మా ల వేసి ఘనంగా నివాళులర్పించా రు. సంఘ సంస్కరణ కోసం ఆమె చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంక య్య, వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవ న్న, సిబ్బంది రాజేందర్, మనోజ్ కుమార్,అంజయ్య,శ్రీకాంత్,దశరథం,లక్మినారాయణ, శ్రీనివాస్, ల క్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి బాధితునికి ఆపన్న హస్తం అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి

**రామగుండం మొత్తం కాలుష్యంతో నిండిపోయింది.**
**రామగుండంలో కాలుష్య రహిత పరిశ్రమలకు కృషి చేస్తానని హామీ: వ్యాళ్ళ హరీష్ రెడ్డి**



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి03**
రామగుండం కార్పొరేషన్ 32వ డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్లో రెండు కిడ్నీలు పూర్తిగా చెడిపోయి డయాలసిస్ చికిత్స తీసుకుంటున్న చంద్రగిరి శశి ప్రసాద్ వైద్య ఖర్చుల నిమిత్తం విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి శశి ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండంలో ఉన్న కాలుష్యం వల్ల ఎంతో మంది ప్రజలు క్యాన్సర్, అదేవిధంగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నారని భవిష్యత్తులో ఇలా వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు, రామగుండంలో కాలుష్య రహిత పరిశ్రమలు రావడానికి కృషి చేస్తానని, అదేవిధంగా కాలుష్యం మూలంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడ్డ కుటుంబాలకు తప్పకుండా భవిష్యత్తులో అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్, ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము, యుగేందర్, కొండ సురేష్ , అనిల్ రాజుల తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు మట్టి లారీలపై కొనసాగుతున్న ఆందోళనలు



**అక్షర వేదం, జైపూర్ జనవరి 03 మంచిర్యాల జిల్లా**
జైపూర్ మండలంలో నర్సింగాపూర్ లో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టు పనుల కోసం వెళ్లే మట్టి లారీల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయని జైపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆందోళనలు కొనసాగుతున్నాయి. శనివారం నర్సింగాపూర్ బస్టాండ్ సమీపంలో స్థానిక గ్రామస్తులు మట్టి లారీలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనుల కోసం పరిమితికి మించిన మట్టిలోడుతో, మితిమీరిన వేగంతో లారీలు వెళుతున్నాయని వాపోయారు. డ్రైవర్లు మద్యం సేవించి నిర్లక్ష్యంగా ఇష్టారీతిలో రోడ్లపై లారీలను పార్కు చేస్తున్నారని ఆరోపించారు. లారీల వేగానికి దుమ్ము ,ధూళి ఇళ్లలోకి చేరి ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని పోలీసు వారిని ఇదివరకే కోరామని తెలిపారు. బ్యారికేడ్ ల ఏర్పాటుకు మండల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల కాలంలో కుందారం, బెజ్జాల గ్రామాల్లో లారీలను అడ్డుకున్న సందర్భాలను గుర్తు చేశారు.

# వేలాల భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు

**పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**అక్షర వేదం, జైపూర్, జనవరి 03**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన వేలాల గట్టు మల్లన్న భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాల లో గల గట్టు మల్లన్న స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు, ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని, జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైవర్లందరూ క్రమశిక్షణతో బస్సులు నడపాలి

**- ప్రయాణికుల కు ఎలాంటి ఇబ్బంది కలగకుం డా సేవ లు అందించాలి**




**అక్షర వేదం/కోరుట్ల జనవరి 3:**
మేడారం జాతర 2026 సందర్భం గా మెట్ పల్లి డిపోలోని సిబ్బంది తో శనివారం సమీక్ష సమావేశాన్ని బి.రాజు కరీంనగర్ రీజినల్ మేనే జర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది మే డారం జాతర సందర్భంగా సేవా భావంతో పనిచేయాలని సూచించ డం జరిగింది. జాతరకు సంబంధిం చిన పనుల పురోగతిని సమీక్షించ డం జరిగింది. జాతర విధులలో పా ల్గొనే సిబ్బంది అందరికీ కావలసిన ఏర్పాట్లు మరియు వారికి కల్పించే సౌకర్యాలు గురించి వివరించడం జరిగింది. జాతర సందర్భంలో ఆర్టీ సీ బస్సులు అన్నీ కూడా ఒకే లైన్లో వెళ్లడం ఎంతో ముఖ్యమని డ్రైవ ర్లందరూ క్రమశిక్షణతో బస్సులు న డపాలని మరియు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవ లు అందించాలని సూచించడం జ రిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ భూ పతి రెడ్డి ,డిప్యూటీ రీజినల్ మేనే జర్ (ఆపరేషన్), శ్రీ మల్లేశం డిప్యూ టీ రీజినల్ మేనేజర్ (మెకానికల్), లు కూడా పాల్గొని జాతర డ్యూటీ లు చేసే ప్రతి ఒక్క సిబ్బందియొక్క పాత్ర గురించి వివరించడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డి పో మేనేజర్, మెకానికల్ మరియు ట్రాఫిక్ సూపర్వైజర్లు కండక్టర్లు, డ్రై వర్లు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కొండగట్టు లో వాయుపుత్ర సద న్ ధర్మశాల నిర్మాణానికి శంకు స్థాపన






**అక్షర వేదం/జగిత్యాల జనవరి 3:**
జగిత్యాల జిల్లా కొండగట్టులో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ క ళ్యాణ్ కి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం కొండగ ట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా తి రుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆ ధ్వర్యంలో సుమారు రూ. 35.19 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వాయుపుత్ర సదన్ 100 గదుల ధర్మశాల నిర్మాణానికి శం కుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ ధర్మశాల నిర్మాణం ద్వారా భక్తు లకు మెరుగైన వసతులు అందుబాటు లోకి రానున్నాయని పలువురు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారు లు, ప్రజా ప్రతినిధులు, టీటీడీ ప్రతినిధు లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధునిక విద్యా భారతి వైతాళికురాలు సావిత్రిబాయి పూలే

**ఘనంగా నేడు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి.**




**అక్షర వేదం/కోరుట్ల జనవరి 3:**
ఆధునిక విద్యా భారతి వైతాళికు రాలు సావిత్రిబాయి పూలే అని చె ట్టు పెల్లి లక్ష్మణ్ అన్నారు. కోరుట్ల ప ట్ట ణ ం లో ని అంబేద్కర్ నగర్ లో ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్ర హం వద్ద సావిత్రిబాయి పూలే కా ర్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి నామని లక్ష్మణ్ పేర్కొన్నారు. అ నంతరం ఈ సందర్భంగా చెట్టుపెల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ తొలి ఉ పాధ్యాయిని సంఘసంస్కర్త రచ యిత్రి సావిత్రిభాయి పూలే అని ఆ మె నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్యగా సుపరిచితురాలని లక్ష్మణ్ అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడు తుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848, జనవరి 1, న పూ ణే,లో మొట్టమొదటిగా బాలికల పాఠశాలను ప్రారంభించిందని అ న్నారు. నూతన వ్యవస్థ కోసం ప్రా ణాలను సైతం ఫణంగా పెట్టి సమ ష్టిగా పోరాటం చేసిన మహనీయు లు వారని సమాజంలోని కులత త్వం ధోరణి కలిగిన చాలామంది పండిత మేధావులు అందరికీ కూ డా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ ఆ మెఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయు రాలు అని అన్నారు. పీడిత ప్రజల కోసం ముఖ్యంగా స్త్రీల విద్యాభివృ ద్ధి కోసం ఎనలేని కృషిచేసిన తొలి తరం ఉద్యమకారుని, ఉపాధ్యా యురాలు, స్ఫూర్తి ప్రదాత సావిత్రి బాయి పూలే అని పేర్కొన్నారు. 18 31, జనవరి 3,న మహారాష్ట్రలోని నైగాన్ ప్రస్తుత సతారా జిల్లా ఆమె జన్మస్థలం కాగా 1897, మార్చి 10,న ఆమె ఈ లోకాన్ని విడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలోవి. హె చ్.పి. ఎస్, నాయకులు వొడ్నాల శ్రీ నివాసరావు, మంగ సాయి నిఖిల్, సామల్ల దశరథం, తరి లక్ష్మణ్ చి ట్యాల గంగారం తదితరులు పాల్గొ న్నారు

# ఎడపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయ్ పూలె జయంతి వేడుక.

**అక్షర వేదం/మహాదేవపూర్, జనవరి 3 :** భారతదేశ మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రి బాయ్ పూలె అని సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య తెలిపారు. భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన మహనీయురాలు సావిత్రి బాయ్ పూలె. 1831 జనవరి 3న మహారాష్ట్రలో జన్మించిన ఆమె, సమాజంలో అణగారిన వర్గాల పిల్లలు, మహిళలు విద్యను అందించాలిసిందే అనే ధృఢ సంకల్పంతో ముందుకు సాగారు. తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలేతో కలిసి దేశంలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి, మహిళా విద్యలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికారు. ఆ కాలంలో మహిళలు చదవడం పాపంగా భావించిన పరిస్థితుల్లో, తీవ్ర అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ సావిత్రి బాయ్ పూలె ఉపాధ్యాయురాలిగా సేవలందించారు. బాల్యవివాహాలు, కుల వివక్ష, స్త్రీలపై అణచివేతలకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోంది అని గుర్తు చేశారు. ఆమె కేవలం ఉపాధ్యాయురాలే కాక, కవయిత్రి,



సామాజిక సంస్కర్తగా కూడా విశేష సేవలందించారు. సావిత్రి బాయ్ పూలె జీవితం విద్యే ఆయుధం, సమానత్వమే లక్ష్యం అనే సందేశాన్ని నేటి తరానికి అందిస్తోంది. ఆమె సేవలను స్మరించుకోవడం అంటే మహిళా హక్కులు, సామాజిక న్యాయంపై మరింత కట్టుబాటుతో ముందుకు సాగడమే అని అన్నారు. ఆ మహనీయురాలి జయంతి ని పురస్కరించుకొని ఎడపల్లి సర్పంచ్ మోతే నీలరాణి సాంబయ్య పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు నోటుబుక్స్, పెన్స్, పెన్సిల్స్, రబ్బర్స్, చాకోమర్స్ వంటి విద్య సామాగ్రి పంపిణి చేశారు. ఈ సందర్భంగా చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమలో ఉపసర్పంచ్ గోగుల రాజమద్దులకృష్ణ ,వార్డు సభ్యులు కన్నూరి పద్మ రవి , మోతే నాగమణి సమ్మయ్య , చేకూర్తి శేఖర్ , గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమంజరి , ఉపాధ్యాయురాలు జ్యోతి ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ స్పందన , ఏ ఎన్ ఎం వెంకటమ్మ ,అంగన్వాడీ సెంటర్ 1 టీచర్ కుమ్మరి లక్ష్మి , అంగన్వాడీ సెంటర్ 2 టీచర్ కుమ్మరి జ్యోతి , వి ఓ ఏ కుమ్మరి భారతి , ఆశవర్కర్ దుర్గం మల్లీశ్వరి , విద్యార్థుల తల్లిదండ్రులు యువకులు దేవరాజు, సునీల్ మాస్,హరీష్,సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలలో మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర వేదం, జైపూర్,జనవరి 03** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థినీ, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ, విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర



సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బడి బాట కార్యక్రమం ప్రారంభం

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరంభం :- ప్రిన్సిపాల్ పిలుపు

**అక్షర వేదం/కోరుట్ల జనవరి 3** :ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థు లు విధిగా చేరాలని, అందుకోసం కళాశాల సిబ్బంది అహర్నిశలు కృ షి చేయాలని జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పి లుపునిచ్చారు. స్థానిక పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్వర్యంలో శనివారం రోజు న స్థానిక ప్రభుత్వ జూనియర్ క ళాశాల ప్రిన్సిపాల్ దేవరాం అధ్యక్ష తన జాతీయ మహిళా ఉపాధ్యా య దినోత్సవాన్ని పురస్కరించు కొని సావిత్రీ భాయి పూలే జయంతి వేడుకల కార్యక్రమంతో పాటు బడి - బాట కార్యక్రమం ప్రారంభమ య్యింది. ఈ సందర్భంగా మెట్ ప ల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇంటర్మీ డియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు త ప్పకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల్లోనే చేరాలని పిలుపునిచ్చారు. సంఘ






సంస్కరణతో పాటు మహి ళలకు విద్య అందించాలన్న లక్ష్యం తో సావిత్రీ భాయి పూలే చేసిన కృ షి ప్రశంసనీయమని, ఆమె ఆశ యాలను సాధించటానికి కృషి చే యాలని ఆయన సూచించారు. మె ట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీ ఏ , బీ కాం. (కంప్యూటర్) కోర్సు లు ఉన్నాయని, భవిష్యత్తులో ఈ కోర్సుల వల్ల ఉద్యోగావకాశాలు పొందవచ్చని విద్యార్థులకు ప్రిన్సి పాల్ డాక్టర్ కే.వేంకయ్య హితవు ప లికారు. మెట్ పల్లి డిగ్రీ కళాశాల వై స్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న మాట్లా డుతూ, కళాశాలలో జిజ్ఞాస, కం ప్యూటర్ ల్యాబ్, విశాలమైన తర గతి గదులు వంటి అన్ని సౌకర్యా లు ఉన్నాయని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వి ద్యార్థులకు సూచించారు. సావిత్రీ భాయి పూలే జయంతి రోజున ప్ర భుత్వ జూనియర్ కళాశాలకు రావ డం అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల సిబ్బం ది బి.రాజేందర్, ఏ.మనోజ్ కుమా ర్,అంజయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్, నర్సయ్య, జగపతి, వెంకన్న, ప్రతి భ, స్వర్ణలత, మహేశ్వరి తదితరు లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుక

**అక్షర వేదం/మంథని,ప్రతినిధి:** మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశ సామాజిక చరిత్రలో మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని,19వ శతాబ్దంలో స్త్రీలు చదువుకోవడం అపరాధంగా భావించిన కాలంలో,అణచివేతకు గురైన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా ఆమె చరిత్రలో నిలిచారు. జనవరి 3న ఆమె జయంతిని జరుపుకోవడం కేవలం ఒక మహానుభావురాలిని




స్మరించుకోవడమే కాదనీ, సమానత్వం,సామాజిక న్యాయం పట్ల మన బాధ్యతను మరోసారి గుర్తు చేసుకోవడమే. నేటి సమకాలీన సమాజంలో, మహిళల అక్షరాస్యత రేటు పెరగడం,మహిళలు రాజకీయాల్లో,క్రీడల్లో సాధిస్తున్న విజయాలను చూస్తుంటే సావిత్రిబాయి ఆశయాలు ఇప్పటికీ ఎంత గొప్పవో అర్థమవుతుంది. ఆమె జీవితం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం. ముఖ్యంగా మహిళల హక్కులు,విద్యావకాశాల పట్ల మన దృక్పథాన్ని మార్చే శక్తి కలిగి ఉంది. ఏఐసీసీ అధినేత్రి సోనియమ్మ ఆశీస్సులతో,రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో తెలంగాణలోని పేద మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు అన్నిరకాల సంక్షేమ,అభివృద్ధి పథకాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొనడం జరిగింది..

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుక లు



**అక్షర వేదం/కోరుట్ల జనవరి 3:** నూతన సంవత్సరం సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు ని కలిసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, ఈ కొత్త సంవ త్సరంలో న్యాయవాదులు అంద రూ బాగుండాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత మరియు వృత్తిగత జీవితంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బార్ అ సోసియేషన్ గదిలో సావిత్రి భాయి పులే జయంతి సందర్భంగా ఆమె ఫోటోకి బార్ అసోసియేషన్ అధ్య క్షులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్ర ధాన కార్యదర్శి పసునూరి శ్రీనివా స్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖ ర్, న్యాయవాదులు జిల్లా వెంకటే శ్వర్లు, సోమ భూమేశ్వర్, మగ్గిడి వెంకట నర్సయ్య, గంద్ర ప్రవీణ్ రా వు, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ ద యాకర్ వర్మ, ఒజ్జెల శ్రీనివాస్, ఓగు లపు శేఖర్, బక్కూరి రమేష్, కాజీ పేట స్రవంతి, ఆకుల మానస, పడి గేల శ్రీనివాస్, గజేల్లి రామ్ దాస్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగ న్, మ్యాన నరహరి, సూర్యనారా యణ, మగ్గిడి నర్సయ్య, మగ్గిడి హరిభూషన్, గురిజెల గోపి, గజ భీంకర్ వెంకటేష్, గుమ్మడి రాజేశ్వ ర్, సామ అనిరుద్, కోల అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

# పలుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు



**అక్షర వేదం/మహదేవపూర్, జనవరి 3:** మహాదేవపూర్ మండలంలోని పలుగుల ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే జన్మదిన వేడుకలు తెలుగు భాషా ఉపాధ్యాయుడు పోచమల్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సావిత్రి భాయ్ పూలే చేసిన సేవలు గుర్తు చేసారు. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం లో భాగంగా అంగన్వాడీ టీచర్లు ఉమామహేశ్వరి, శైలజ మేడంలను పూలమాల ,శాలువా తో ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. మల్లేష్ , తోపాటు ఉపాధ్యాయులు రజినీష్ , పోచమల్లు ,పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, ఆయాలు పాల్గొన్నారు


# కొమరం భీం కాలనీలో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు



**అక్షర వేదం/మహాదేవపూర్, జనవరి 3:** మహాదేవపూర్ మండలంలోని అన్నారం కొమురం భీమ్ కాలనీ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో భాగంగా గ్రామ పంచాయతి సర్పంచ్ నిర్ల ప్రభాకర్,ఎంపీ యుపిఎస్ పాఠశాల పిల్లలు తో కలిసి మాట్లాడుతూ భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యయరాలు సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నేగావ్ గ్రామంలో జన్మించారు. ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళా విద్య కోసం అలుపెరుగని ఫోరటం చేశారు. ఆమె చేసిన కృషికి గుర్తుగా దేశవ్యతంగా మహిళా చైతన్య స్ఫూర్తి, స్త్రీల హక్కులకై పోరాడిన ఆధారామ్మూర్తి సామజిక రుగ్మతలపై,సాంఘిక దూరచారాల నిర్మూలనకు ఫోరాడిన వీ రవనితా ,తొలి మహిళా ఉపాధ్యయరాలు ,సంఘ సంస్కర్త, విద్యావతీ కవయిత్రి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ సెక్రటరీ కుమారస్వామి కారోబార్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు

## మన తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/మేడిపల్లి;జనవరి 03**
మన తెలంగాణ దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి మాజీ మంత్రి ,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాన్ని నిర్భయంగా చెప్పుతూ పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలవడంతో పాటు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు,వివిధ పత్రికల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి



**అక్షరవేదం/గోదావరిఖని: జనవరి03**
ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ భవన్, దళిత సంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు కన్వీనర్ పులిమోహన్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, కాంపల్లి సతీష్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు సావిత్రిబాయి పూలే అణగారిన బహుజన దళిత వర్గాల కోసం విద్యనందించిన మహోన్నత త్యాగమూర్తి అని సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు. ప్రధాన చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో నాయకులు చిలుక ప్రసాద్, కనుకుంట్ల రమేష్, కోరే శంకర్, శశికుమార్, సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పేర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు






**అక్షర వేదం జోగులాంబ గద్వాల్ ప్రతినిధి**
మహాత్మ సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరు లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి నారాయణ రావు ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే కి ఘనంగా నివాళులర్పించి విద్యార్థులను ఉన్నత విద్యలో ఉండడానికి ప్రబోధించడం జరిగింది. మహిళా ఉపాధ్యాయినులకు గేమ్స్ నిర్వహించి గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు మరియు మహిళ ఉపాధ్యాయినులు అందరినీ శాలువాతో సత్కరించి గౌరవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతాప్ శ్రీకాంత్ రాజేందర్ జగదీశ్వరా చారి,స్వప్న రామకృష్ణ గౌరీ శంకర్,జయరాజు సుధాకర్ సంపత్ కుమార్, వెంకటరాములు పి.డీ రమణ, కాంప్లెక్స్ సిఆర్పి అజం పాషా యువరాజు,రాజ్యలక్ష్మి కవిత మల్లేశ్వరి త్రైసీన్ లు పాల్గొన్నారు విద్యార్థినిలలో ఇన్స్పైర్ చేసే ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగత్వం అవుతాయి అని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి నారాయణ రావు తెలిపారు.

# మహిళల చేత అక్షరాలు దిద్దించిన ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలేడాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి





**అక్షర వేదం: వనపర్తి :**
సమాజంలో అన్ని రుగ్మతలను తొలగించే శక్తి విద్య కే ఉందివిద్య ద్వారానే మహిళాభ్యున్నతి సాధ్యమని వారికోసం పాఠశాలను స్థాపించిన భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుశ్రీమతి సావిత్రిబాయి పూలె జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కలెక్టర్ రేట్ లో ఉత్తమ మహిళా ఉపాధ్యాయరాలకు సన్మాన పురస్కారాల కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే 1831 జనవరి 3 నా మహారాష్ట్రలో జన్మించింది. ఆమె తొమ్మిదవ ఏట మహాత్మ జ్యోతిబాపూలే తో బాల్య వివాహం జరిగింది అని అన్నారు. సావిత్రిచురుకుదనం, ఉత్సాహం గమనించిన పూలే ఆమెకు చదవడాన్ని, రాయడాన్ని నేర్పించారు అహ్మద్ నగర్ లోని మిషనరీ సంస్థలో చేరి టీచర్ ట్రైనింగ్ కూడా పూర్తిచేశారు అని తెలిపారు. పదిహేడేళ్ల యువతి, వివాహితఅమ్మాయిల కోసం ఒకస్కూలు పెట్టింది పిల్లలు ఉత్సాహంగా ఆమె దగ్గర అక్షరాలు దిద్దడానికి వెళ్లేవారని అది చూసి కొందరికి కన్నుకుట్టింది ఆడపిల్లలకు,అదీ అన్ని కులాల వారికీ చదువు అవసరమా? అనుకున్నారు. వద్దని చెబితే వినడం లేదని బడికివెళ్లే సమయంలో రాళ్లు విసరడం, బురద చల్లడం ఆమె మీద దాడులు చేసి,అసభ్యపదజాలంతోఅవమానించడం,ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారు అయినా ఆమె తొణకలేదు, బెణకలేదు సంచీలో మరో చీర పెట్టుకుని బడికి వెళ్లిబురద అంటిన చీరను మార్చుకొని ఆరుగురు బాలికలతోమొదలై మూడేళ్లు తిరిగేసరికల్లా మూడు పాఠశాలలు,150మంది విద్యార్థినులకు విస్తరించింది అని అన్నారు. ఆమె ప్రయత్నం మరోఏడాదికల్లా పుణె ప్రాంతంలో 18స్కూళ్లు పెట్టారు ఆ దంపతులు 175ఏళ్ల క్రితం సమాజానికి ఎదురు నిలిచివాళ్లు వేసిన పునాది మీదే నేటి మనస్త్రీవిద్య, మహిళాభ్యుదయం వేళ్లూనుకున్నాయి అని అన్నారు. 1852లో 'మహిళా సేవా మండల్' స్థాపించి మహిళలకువారి హక్కులపై అవగాహన కల్పించడం మొదలెట్టారు సావిత్రి బాల్య వివాహాలను వ్యతిరేకించి, కులాంతర వివాహాలను ప్రోత్సహించారు వితంతువుల పట్ల సమాజం ఆచరిస్తున్న దురాచారాల నిర్మూలనకు పోరాడి గెలిచారు కుల వ్యవస్థకు,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడటం తమసామాజిక బాధ్యతగా భావించిన పులె దంపతులుఅణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారు అని అన్నారు. భర్త జ్యోతిరావు పూలే మరణించిన తరువాత ఆయనచితికి తానే స్వయంగా నిప్పు పెట్టారు సావిత్రి అప్పటివరకూ భర్తతో కలిసి పనిచేసిన ఆమె ఆపై ఒంటరిగానేప్రయాణం కొనసాగించారు సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడటానికి 1873లో జ్యోతిరావుప్రారంభించిన సత్యశోధక్ సమాజ్ను విజయవంతంగానడిపించారు అంటరానితనం నిర్మూలన, దళితుల విద్యకుప్రాధాన్యమిచ్చారు 'కావ్య పూలే' బవన్ కాశి సుబోధ్‌రత్నాకర్' అనే కవితా సంపుటాలను వెలువరించారు అని తెలిపారు. 1897లో ప్లేగు బాధితులకు సేవచేస్తూ తానూ వ్యాధిబారినపడి మరణించారుఆ త్యాగమయి జ్ఞాపకార్థంఆపుణె వర్సిటీ పేరును సావిత్రీబాయి పూలేవిశ్వవిద్యాలయంగా మార్చారు అని అన్నారు. దేశంలో బాలికల కోసంతొలి పాఠశాలను పెట్టిన సావిత్రీబాయి సేవలకుగుర్తింపుగా ఆమె జయంతినిమహిళా ఉపాధ్యాయదినోత్సవంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయురాలకు మీ పరిసర ప్రాంతంలో ఉన్న మహిళలను చదివే విధంగా ప్రోత్సహించాలని విన్నవించారు. సమాజంలో స్త్రీలకు ఓపిక ,సహనం ,ధైర్యం చాలా ఎక్కువ అని మహిళా శక్తిని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని విద్య సమస్యలను ప్రజావాణిలో పరిష్కరించి ఉద్యోగాలను కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో టి పి సి సి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, సమద్ మియా, నాగార్జున, వేనా చారి, ఆవుల చంద్రశేఖర్ , గద్దం వినోద్, పెంటన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో మహిళా ఉద్యమ చరిత్రకు తాత్విక భూమికను ఏర్పరిచిన క్రియాశీలక శక్తి సావిత్రి భాయిపూలే

మహాత్మా జ్యోతిరావు పూలే ఇంట ప్రారంభమైన నిశ్శబ్ద విప్లవం; సాంప్రదాయ సమాజ పరిధిని దాటి సమాజ మరమ్మత్తు చేయడానికి బయటకు వచ్చిన విద్యావంతురాలు సావిత్రి బాయ్ పూలే. ఇరవై రెండు సంవత్సరాలకే కుల,లింగ వివక్షత గురించి, మతతత్వం గురించి చరిత్ర గురించి విద్యగురించి, ఆలోచనలు చేసి తాత్విక భూమికను ఏర్పరిచింది. స్త్రీలు సర్వమానవ హక్కులను అనుభవిస్తూ ఆత్మ గౌరవంతో జీవించాలని కలలు కన్నది. స్త్రీలు తమ శరీరం మీద హక్కులను ఖబ్జా చేసిన సాంప్రదాయాలను ఖండించింది. నా దేహం నశించవచ్చు; కానీ సామాజిక చైతన్యానికి మరణం లేదు, పూలే చివరి మరణపు మాటల




స్ఫూర్తితో తన జీవిత ప్రయాణాన్ని కొనసాగించింది. తన సామాజిక లక్షసాధనలో జీవితాంతం మహత్మ జ్యోతి రావు పూలే మార్గంలో నడిచింది. పోరాటం చేసింది. మానవత్వం నిండిన హృదయంతో ప్రజల జీవితాల్లో మార్పు కోసం అణగారిన దళితుల, స్త్రీల అభ్యున్నతి కోసం సావిత్రి బాయ్ పూలే కృషి చేసింది. ఆత్మ గౌరవంగా బతకడమనేది మనిషి జన్మహక్కుఆ హక్కుల కోసం ఆదునిక మహిళలందరూ పోరాడాల్సిన అవసరం నేడు ఉంది:జో రీ గ ల శ్రీనివాస్రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణి



**అక్షరవేదం/గోదావంరిఖని: జనవరి03**
గోదావరిఖని వాస్తవ్యులైన పిన్నింటి రవీందర్ రెడ్డి సరళ దంపతుల మనవరాలు పిన్నింటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎల్కలపల్లిలో శనివారం 85మంది విద్యార్థిని విద్యార్థులకు రూ 40వేల విలువచేసే స్పోర్ట్స్ యూనిఫామ్ లను అందజేశారు. ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ. దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలకలపల్లి గ్రామ సర్పంచ్ అంజిబాబు, గుంటూరుపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం హరినాథ్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు , పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏ వి ఆర్ కన్స్ట్రక్షన్స్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి; బోడుప్పల్,జనవరి 03,**
భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఏ వి ఆర్ కన్స్ట్రక్షన్స్ 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ వి ఆర్ కన్స్ట్రక్షన్ నాణ్యతకు మారుపేరు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ వి ఆర్ కన్స్ట్రక్షన్స్ అధినేత తుప్పత్ ఆనంద్ సతీమణి ఉమా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ రూరల్ జిల్లా ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాస్,బోడుప్పల్ వెస్ట్ జోన్ అధ్యక్షులు తల్లారి రవి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామల పవన్,మునిపాల పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.